# ఎవరో విజేత

ఎం. విజయకుమారి



ఈ వారం దెయ్యం కథ

“అమ్మా! శాంతీ కొంచెం మంచినీళ్లు పట్రా తల్లీ!” అంటూ వాలుకుర్చీలో కూలబడి తను తెచ్చుకున్న పత్రిక ముఖచిత్రం చూస్తున్నారు జగన్నాధంగారు.

గ్లాసుతో నీళ్లు అందిస్తూ “కొత్త పత్రిక అప్పుడే వచ్చేసిందా నాన్నా? ఒక్కసారి సీరియల్ చదివేసి ఇచ్చేస్తానుండండి” అంటూనే తండ్రి చేతిలో పత్రిక లాక్కుంది శాంతి. “అప్పుడే తొమ్మిది దాటింది. కాలేజికి వెళ్లవాఏం? నా వంట అయిపోయింది. ఏదీ ఆ పత్రిక ఇటివ్వు” అంటూ శారదాంబగారు శాంతి చేతిలో పత్రిక తీసుకొని గోడకి చేరబడ్డారు. ఇంతలో స్నానానికి వెళ్ళబోతున్న కృష్ణ టవలూ, సబ్బూ గిరాటేసి తల్లి చేతిలో పత్రిక లాక్కొని గదిలో దూరి తలుపేసుకున్నాడు. సీరియల్ గబగబా చదివి పరుపు కింద పత్రిక దాచేసి కాలేజికి టైమయిపోతోందని పరుగులు తీశాడు.

“కొంపలో ఉన్నానని పేరేగానీ ఒక్కనాడూ పత్రిక రాగానే చదవనిచ్చిన పాపాన పోరు” విసుక్కుంటూ కూతురికి అన్నం పెట్టడానికి లేచారు శారదాంబగారు.

“అయినా పత్రిక కొని బజారులోనే చదివి ఇంటికి తీసుకురావాలి గానీ లేకపోతే ఈ గడుగ్గాయిలు చదవనిస్తారా? వీళ్లకి కాలేజీ పుస్తకాలకన్నా ఇవి ఎక్కువై పోయాయి” విసుక్కుంటూ కుర్చీలోంచి లేచి “ఒరేయ్ కిష్టిగా ఆ పత్రిక ఇలా తగలెయ్ కాలేజీకి పోతూ కూడా పుస్తకం దాచుకుంటావేం” అని ఒక్క గావుకేక పెట్టేరు జగన్నాధం గారు. “పరుపు క్రింద పడేశా తీసుకోండి నాన్నా” సైకిల్ తీసుకుంటూ అరిచాడు కృష్ణ. ఎంత వెతికినా పుస్తకం మాత్రం దొరకలేదు ఆయనకి. “నువ్వు గానీ తీశావేమిటే వాడటు వెళ్లగా చూసి శారదా! వంటింట్లోకి వచ్చేరాయన.” “ఇది మరీ బాగుంది, మీ ఎదురు గానే కదా వాడు నాచేతిలోది తీసుకోగానే నేనిలా వచ్చాను. పత్రిక వచ్చిన రెండు మూడు రోజుల వరకు నాచేతికే రాదు” కూతురికి మజ్జిగ పోస్తూ “నువ్వు గాని తీశావా? అన్న భావంతో శాంతి ముఖంలోకి చూశారావిడ.” “నాకసలు తెలీదు గానీనే కాలేజీకి పోతున్నా”నంటూ హడావిడిగా బైటపడింది శాంతి. పిల్లలు బయటకు వెళ్లేక జగన్నాధంగారు, శారదాంబ గారు కూడా వెతికిన చోటు వెతక్కుండా రెండు గంటల సేపు పత్రిక కోసం ఇల్లు తిరగేశారు. కానీ ఎక్కడా దొరకలేదు. ఇంతలో ఎలా మాయం అయిందబ్బా అని ఆశ్చర్యపోయారు. సాయంత్రం పిల్లలు వచ్చాక మళ్లీ వెతకడం, ఒకరినొకరు తిట్టుకోడం జరిగేయి కానీ పత్రిక దొరకలేదు. మర్నాడు ప్రక్కయింట్లో శాస్త్రిగారిని అడిగి తెచ్చుకొని ఆ వారానికి పత్రిక చదవడం పూర్తి చేశారు.

** ** **

“ఏమండీ! ఇవాళ్టికి కాఫీ మీరు కలిపేద్దురూ ఇద్దరికీ కొంచెం తలనొప్పిగా ఉంది” కాలేజీ నుంచి అప్పుడే వచ్చిన సుశీల భర్త శాస్త్రికి ఆదేశించి పత్రిక తీసుకొని సోఫాలో కూర్చుంది. “మేడమ్ గారికి పత్రిక దొరికిందా? అయితే ఒర్థి తలనొప్పే నన్నమాట. నేను ఛస్తే కలపను, నేనూ ఇప్పుడేగా వచ్చేను. నువ్వే కలిపి తీసుకురా, ఈలోపుగా సీరియల్స్ రెండూ చదివేసి ఇచ్చేస్తా” భర్తగా హుకుం జారీ చేస్తూ ఆవిడ చేతిలో పత్రిక తీసుకొని ప్రక్కనే కూర్చున్నాడు. తప్పదురా నాయనా అనుకుంటూ లేచి, వంటింట్లోకి నడిచిందావిడ. శాస్త్రిగారు ఒక ప్రైవేట్ కంపెనీలో స్టెనోగా పనిచేస్తున్నారు. సుశీల గవర్నమెంట్ కాలేజీలో బోటనీ లెక్చరర్. ఒక్కర్తె కూతురు, హైస్కూల్లో టెన్త్ చదువుతోంది. ఆ పిల్ల వస్తూనే “హాయ్ డాడ్. మేగజైన్ అప్పుడే వచ్చేసిందా! ఒక్కసారి ఇవ్వండి డాడీ! ఓన్లీ హాఫ్‌యాన్ అవర్‌లో చదివేసి ఇస్తా” అంటూనే బ్యాగ్ సోఫాలో పడేసి పుస్తకం తీసుకొని బాత్‌రూంలోకి పోయింది. షెల్ఫ్‌లో పెట్టి ముఖం కడుక్కొని టవల్‌తో ముఖం తుడుచుకుంటూ పుస్తకం కోసం చూసింది. అక్కడలేదు. ఏడుపు గొంతుతో “ఏమిటి మమ్మీ! అప్పుడే లాక్కుపోయావా! నాకేం తెలీదు.నాకు ముందు పుస్తకం ఇస్తేనే ఇవాళ భోంచేసేది నేను” హరం వేసి మంచం మీద అడ్డంగా పడింది ముద్దుల కూతురు ఉమ.

“ఇదెక్కడి గోలేతల్లీ! నేనింకా కిచెన్ లోంచి బైటకు రానేలేదు నామీద విరుచుకుపడుతున్నావు. అయినా బాత్‌రూం తలుపువేసుకుంటే నేనెలా తీసేననుకున్నావ్? ఇదిగో ఈయనే తీసి ఉంటారు వెనకే వచ్చి” అంటూ కాఫీ కప్పు పెద్ద శబ్దంతో టీపాయ్ మీద ఉంచింది సుశీల.

“ఇది చాలా అన్యాయం సుశీలా! బేబి చేతిలోది నేనెప్పుడైనా తీసుకున్నానా! అన్నింటికీ బేబియే ఫస్టున ఉండాలంటాను కదా!” అయితే పత్రిక ఏమయినట్లు, ఆశ్చర్యంగా ఉందే, పత్రిక వెతికి ఇస్తానని హామీ ఇచ్చి ఉమని బ్రతిమలాడి టిఫిన్ తినిపించింది సుశీల. ఒక గంటసేపు ఇల్లు ఇటునుంచి అటు మార్చినా ఏమీ లాభం లేకపోయింది. ఏం చేస్తాం! ప్రక్క జగన్నాధం గారిని అడిగి ఈ వారానికి చదువుదాం! ఇప్పుడే వస్తానుండు” అంటూ శాస్త్రిగారు బైటపడ్డారు.

“ఏమిటండోయ్ శాస్త్రిగారూ! ఇలా వచ్చేరు. ఏమిటి విశేషం? కుర్చీ దగ్గరగా జరుపుతూ “ఇదిగో శారదా ఇంకొక కప్పు కాఫీ పట్రా శాస్త్రిగారు వచ్చేరు” అంటూ లోపలికి ఒక కేకవేశారు.

“ఏం లేదు జగన్నాధంగారూ! పత్రిక కొని ఇంటికి తెస్తూనే మాయింట్లో గోల



మొదలు. ఎవరికి వారే మొదట చద వాలని,ఆ కీచులాటలో ఈ వారం పత్రిక ఎక్కడ పోయిందో...ఇల్లంతా వెతికినా దొరక లేదు. బేబీ తీసుకొని బాత్‌రూంలో షెల్ఫ్‌లో పెట్టేనంటుంది. చాలా ఆశ్చర్యంగా ఉంది. మీరు పత్రిక నిన్ననే కొన్నట్లున్నారు. ఒక్క సారి ఇద్దురూ!" కాఫీ కప్పు అందుకుంటూ "కులాసానా ఒదినగారూ" అన్నాడు శారదాం బను పలకరిస్తూ.

"ఏమిటీ? మాయింట్లో క్రితం వారం ఇదే గొడవ అయి మళ్లీ ఆ పత్రిక కని పిస్తే ఒట్టు. ఈ వారం మీ యింట్లోనా? బాగుంది. ఇదేదో మిస్టరీలాగుంది. పత్రిక మా యింట్లో నిన్న రాత్రికే చదివేశారు తీసుకెళ్లండి" అని పత్రిక తెచ్చి శాస్త్రిగారికి చ్చేరాయన.

** ** **

"ఏమిటయ్యా టూనాట్ సెవెన్ ఇన్ని కంప్లయింట్స్ ఉన్నాయేమిటి ఈరోజు" అంటూ ఒక్కొక్కటీ తిప్పి చూస్తున్న ఇన్స్ పెక్టర్ గంగరాజుకి మతిపోయింది. దాదాపు ఏభై ఉన్నాయి. అన్నీ పత్రికలు చాలా మిస్టీరియస్‌గా మాయం అవుతున్నాయి కనుక ఏక్షన్ తీసుకోమని అర్థింపులు.

"ఇదెక్కడి గోలయ్యా! డబ్బో, బంగా రమో పోయిందని కేసు పెట్టడం తెలుసు కానీ పత్రిక పోయిందని పైగా ఏభై మంది కంప్లయింటా? ఎక్కడి వాళ్లు వీళ్లంతా"

సుభాష్ నగర్ కాలనీ వాళ్లు సార్. మీరు లేరంటే ఇంకొక అరగంటకి వస్తామని ఈ కాగితాలు మీ టేబిల్‌మీద ఉంచమని ఇచ్చి వెళ్లారు.

"ఇచ్చిన వాళ్లకి బుద్ధి లేకపోతే నీకుండ ద్దయ్యా తీసుకుందికి? దీనివలన మన కేమైనా మిగులుతుందా ఏడుపా" ఇంకా ఏదో అనబో తున్న ఇన్స్‌పెక్టర్ లోపలికి వస్తున్న వాళ్లని చూసి ఆగిపోయాడు. నవ్వు ముఖాన పులు ముకుంటూ "రండిసార్, ఇంకా ఎవరో అను కున్నా" నాలుగేళ్ల క్రితం రిటైర్ అయిన ఎస్పీ లోకనాథం, గవర్నమెంట్ డాక్టర్ ప్రకాశ్, తహసీల్దారు గుర్నాథంగారు, జగ న్నాథం, శాస్త్రిగార్లను రిసీవ్ చేసుకుంటూ కూర్చోబెట్టేడు మర్యాదగా.

"చూడండి ఇన్స్‌పెక్టర్‌గారూ! ఆ కంప్ల యింట్స్ ఇచ్చింది మేమే. చాలా ఆశ్చర్యకర మైన విషయం ఇది. నా సర్వీసులో ఇలాంటిది వినలేదు. వరసగా ఆరునెలల నుంచి వారా నికి ఒక ఇంట్లో పత్రిక మాయం అవుతోంది. ముందు ఏదోలే అని ఊరుకున్నాం. కానీ వరసగా ఒకరి యిల్లు తర్వాత మరొకరింట్లో మాయం అవుతోంది. ఎంత ప్రయత్నించినా దొంగ లెవరో దొరకడం లేదు. అఫ్టరాల్

పత్రికే కదా అంటారేమో! మార్కెట్‌లో అది దొరకడమే గగనమైపోతోంది. ప్రతీ వారం వాళ్లనీ వీళ్లనీ ఏమడుగుతాం? అయినా దీని అంతం చూడవలసిందే! ఇది మీ 'డిపార్టుమెంట్‌కే ఒక ఛాలెంజ్ అనుకోండి. మీరెలాగైనా ఆ దొంగను పడితేగానీ మా కాలనీలో మనశ్శాంతి ఉండదు" సుదీర్ఘంగా ఉపన్యసించి ఊపిరి తీసుకున్నారు ఎస్పీగారు.

"ఓకే! ఓకే! వైనాట్? మీరు చెప్పడం మేం చెయ్యకపోడమూనా! నెక్స్టు వీక్ పత్రిక మార్కెట్‌లోకి రాగానే మీరంతా కొనుక్కొని వెళ్లండి. మీరు చెప్పిన ప్రకారం ఈ వారం కాలనీ చివరి యింట్లో పత్రిక పోవాలి. తగిన ఏర్పాట్లు నేను చూస్తాను. దీన్తో ఆ పత్రిక దొంగ, వాడితల్లో జేజమ్మ దిగి వస్తారు. మీరు నిశ్చింతగా ఉండండి సార్" వినయంగా చెప్పేసరికి అంతాశెలవు తీసుకున్నారు. అన్నట్లుగానే గట్టి బందోబస్తు ఏర్పాటు చేసేడు ఇన్స్‌పెక్టర్. ఈసారి కాలనీ ధాటేక ఉన్న ఇంట్లో పత్రిక పోయిందని, ఆ వరసన నాలుగిళ్ల నుంచి నాలుగు వారాలు పత్రికలు పోయినట్లు కంప్లయింట్స్ వచ్చేసరికి జుట్టు పీక్కున్నాడు ఇన్స్‌పెక్టర్. దొంగ దొరకడు. కంప్లయింట్స్ రావడం మానవు. ఆఫ్టరాల్ పత్రిక దొంగను పట్టలేక పోతున్నందుకు పోలీసు డిపార్ట్‌మెంట్ చేతకానిదని

# ఎవరీ విజేత

ప్రజలు దుయ్యబడుతున్నారు.

** ** **

పత్రిక మొదలుపెట్టి ఏభై సంవత్సరాలైన సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుగుతాయని, ఆ పత్రిక కోసం కొత్త రకంగా హాస్యరస దెయ్యాలకథల పోటీ పెడుతున్నామని, మొదటి బహుమతి వెయ్యి రూపాయలు, రెండవ బహుమతి ఏడువందల యాభై, మూడవ బహుమతి ఐదు వందలు ఉంటాయని నూతన రచయితలను ప్రోత్సాహపరుస్తూ ఒక ప్రకటన చేసేరు పత్రికాధికారులు. ఇంకేముంది? నెల తిరిగేసరికి వందలకొలది కథలు వచ్చి పడ్డాయి. గడువు పూర్తయింది. పదిమంది సభ్యులు కూర్చొని వాటి లోంచి మూడు కథలు ఎంపిక చేసారు. మరుసటి పత్రికలో బహుమతి గ్రహీతల ఎడ్రసులు వేస్తూ విజయవాడలో జరిగే ఉత్సవాలకు అందరికీ ఆహ్వానం పంపుతూ, బహుమతులను అక్కడికి స్వయంగా వచ్చి తీసికోవలసిందిగా ప్రకటన చేశారు.

ప్రథమ బహుమతి గ్రహీత శ్రీ డి.కె. అంబర్‌వీధి, తారాపురం అని వేశారు. పూర్తి పేరు ఉండాలని, ఫోటో పంపమని ఆ ఎడ్రస్‌కి పత్రికాధికారులు రాసిన ఉత్తరానికి జవాబు రాలేదు. ఫంక్షన్‌లో బహుమతి తీసుకుందికి వస్తారు కదా అనుకున్నారు వాళ్లు. ఉత్సవాలు ఆరంభం అయ్యాయి. మొదటి రోజు బహుమతి ప్రదానం. గౌరవాధ్యక్షులుగా నగర మేయర్‌ని ఆహ్వానించారు. పత్రికా సంపాదకుని ఉపన్యాసంతో సభ ప్రారంభమయింది. "ప్రియమైన పత్రికా పాఠకులారా! అభిమానులారా! పత్రిక యాభైవ పుట్టిన రోజు సందర్భంగా మేము జరుపుతున్న ఈ స్వర్ణోత్సవాలకు మీరంతా వచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నందుకు మా ధన్యవాదాలు. ఈసారి

కథల పోటీ ప్రత్యేకత మీకు తెలిసినదే! వెరైటీగా ఉంటుందని చేసిన మా ప్రయత్నంలో అసంఖ్యాకంగా వచ్చిన హాస్యరస, భయానక దెయ్యాల కథలను ఎంపిక చెయ్యడం మాకొక పెద్ద పరీక్ష అయింది. దేనికదే బాగున్నప్పటికీ వాటిలో మూడు కథలను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. బహుమతి గ్రహీతలు వారి పేర్లను పిలిచినప్పుడు స్టేజిమీదకు వచ్చి అధ్యక్షులు వారందజేసే బహుమతులను గ్రహించవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమం తరువాత జరిగే వినోద కార్యక్రమాలు కూడా తిలకించి సభను జయప్రదం చెయ్యవలసిందిగా కోరుతున్నాను" అంటూ మొదటి బహుమతిని 'గగన చరులు' అన్న నవరస భరిత దెయ్యాల కథకు ఇవ్వడమైనది. రచయిత

పునః ప్రారంభం!

బైద్యనాథ్ ఆరోగ్యదీపిక

పాఠకుల ఆరోగ్య సంబంధమైన ప్రశ్నలకి బైద్యనాథ్ ఆరోగ్యభవన్ వైద్య నిపుణుల సమాధానాలను త్వరలో తిరిగిప్రారంభిస్తున్నామనితెలుపటానికి సంతోషిస్తున్నాము. పాఠకులు తమ ప్రశ్నలని 'కూపన్'తో జతపరచి పంప గోరుతున్నాము.

-ఎడిటర్

కూపన్

ఆంధ్రసచిత్ర వారపత్రిక

" బైద్యనాథ్ ఆరోగ్య దీపిక "

ప్రశ్న :......................................................

..............................................................

..............................................................

పంపినవారి పేరు:

పూర్తి చిరునామా :

విడుదలయ్యింది!



హాయిగా నవ్వాలనుకునే వారికోసం.....

ఆంధ్రుల అభిమాన రచయిత

మల్లాది వెంకటకృష్ణమూర్తి

తాజానవల సరికొత్తముగింపుతో.

యమాయనమః

(ఆంధ్రజ్యోతి వీక్లీ సీరియల్)

వెల: రూ30/-

Ph:67472

స్రవంతి పబ్లికేషన్స్

మాచవరం-విజయవాడ-520004



## ప్లాట్‌ఫామ్ 'భీష్ముడు'

అది మద్రాసు. అక్కడ అతడు ఓ బిచ్చగాడు. అయితే అందరిలా అమ్మా...బాబు...ధర్మం అంటూ అడుక్కోడు. ఓ శిలువపై మేకులు కొట్టినట్టు పడుకొని వింతగొల్పే రీతిలో ఆకర్షణీయంగా అడుక్కొనేవాడు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న టి. వి. మహా భారత్ పిల్లలనుంచి పెద్దలవరకు అనుసరించి ఆ పాత్రల ప్రభావం వారిపై పడి అలాంటి దుస్తులు ధరించటం, పిల్లలు బాణాలు, విల్లులు చేతపట్టి తిరగటం జరిగింది. మద్రాసులోని రామయ్యాన్ అనే బిచ్చగాడు టి. వి. మహా భారత్‌లోని 'భీష్ముడు'వలే అంపశయ్యమీద పండుకొన్నట్లు 'ముళ్ళు' శయ్యలాగా చేసుకొని పడుక్కొని అడుక్కోవటం ప్రారంభించాడు. అక్కడ 'రామయ్యాన్'ను ప్లాట్‌ఫామ్ భీష్ముడు అని పిలుస్తుంటారు అందరూ వేళాకోళంగా. డబ్బులు మాత్రం దండిగానే పడతాయి.

-శాంతి

శ్రీ డి.కె. గారిని వేదిక మీదకు రావలసిందిగా కోరుతున్నాను. వెయ్యి రూపాయలు గల పళ్ళెం అధ్యక్షులు వారి కిస్తూ సభ వైపు దృష్టి సారించారాయన. ప్రేక్షకులంతా 'ఎవరా ఈ డి.కె.' అని వెను తిరిగి చూస్తున్నారు.

"ఇక్కడే ఉన్నాను. అధ్యక్షుల వారికి నమస్కృతులు మీ కుడివైపుకు తిరిగి ఆ పళ్ళెం ఇటు అందివ్వండి" అన్న కంఠం వినిపించింది. కానీ వేదిక మీద పత్రిక కార్యవర్గ సభ్యులు, అధ్యక్షుల వారు తప్ప ఎవరూ కనిపించలేదు. ఉప సంపాదకుడివైపు తిరిగి "ఏమిటండోయ్! చాలా కామ్‌గా కథ రాసేసి ఫస్టు ప్రయిజ్ కూడా కొట్టేశారే!" నవ్వుతూ అన్నాడు సంపాదకుడు.

"పొరపాటు సార్! డి.కె. అంటే దండమూడి కోదండం అనుకున్నారా! ఇటీజ్ ది కింగ్ ఆఫ్ ది డెవిల్స్, అంబర్ స్ప్రిట్" ఇప్పుడర్థం అయిందనుకుంటా నేను మనిషిని కానని చాలా కూల్‌గా వినిపించిందిసారి స్వరం. "ఏ...ఏ...ఏమిటి, ను...నువ్వు.... మ..మ.. నిషివి కావా!" అప్పటికే చెమటలు పట్టిన ముఖం తుడుచుకుంటూ, వణుకుతూ చేతిలో పళ్ళెం జారవిడిచేరు అధ్యక్షుల వారు. కానీ ఆశ్చర్యంగా ఆ పళ్లెం గాలిలో నిలిచింది. సభలో ఎవరికీ నోటమాట లేదు. ఎవరికి వారే బ్రతుకు జీవుడా అని జారుకోబోతున్నారు.

"ఇది చాలా అన్యాయం! ఒక దెయ్యం రాసిన కథకు ఫస్ట్ ప్రయిజ్ ఇవ్వడమా!" గొంతు పెగుల్చుకొని అరిచాడు రెండవ బహుమతి గ్రహీత కృష్ణమూర్తి కూర్చిలోంచి లేచి.

"అన్యాయమా! ఏదీ మళ్లీ అను. దెయ్యాల కథలపోటీ పెట్టడం బాగుందా? నేను పార్టిసిపేట్ చెయ్యడం బాగులేదు. అయినా మా గురించి మీకేం తెలుసునని రాస్తారు? మా ప్రపంచం గురించి మేము వర్ణించినట్లు మీ మానవులు వర్ణించలేరన్న సంగతి నాకథకు ఫస్టు ప్రయిజు ఇవ్వడంలోనే తెలుస్తోంది. అదీ కాక నిబంధనలలో దెయ్యాలు పాల్గొనకూడదని ఏమీ లేదే! ఒక దెయ్యం కూడా మీ పత్రికాభిమానిగా ఉన్నందుకు, బహుమతి గెల్చుకున్నందుకు సంతోషించి నోరు మూసుక్కూర్చో!" చెవి దగ్గరగా గట్టిగా వినిపించడంతో కృష్ణమూర్తి మొదటి కుర్చీలో కూలబడ్డాడు. సభలో ఉన్న వాళ్లు భయంతో వణికిపోతూ బైటకు పోడానికి ప్రయత్నం చేస్తున్నారు.

"ఎవరూ కదలడానికి వీల్లేదు కూర్చోండి" ఈసారి వేదిక మీద కంఠస్వరం వినిపించింది. 'ఇదొక్కటి గోలరా బాబూ మన చావుకే వచ్చేం ఇక్కడికి' అనుకుంటూ గుండెలుగ్గబట్టుక్కూర్చున్నారు అందరూ.

"ఏవయ్యా ఫొటో గ్రాఫరూ! ఇటొక స్నాప్ లాగు, అధ్యక్షుల వారూ? ఆ పళ్లెం ఇటు అందిస్తున్నట్లు నిల్చోండి. అధికార పూర్వక శాసనాన్ని పాటించేరు అధ్యక్షులు. కానీ ఆయన ముఖం పాలిపోయి పెదవులు వణుకుతూ, చెమటలు కారుతూ ఎంత త్వరగా బైటపడదామా" అన్నట్లుంది.

"థాంక్యూ! బైదిబై ఇంకొక విషయం. ఇన్స్‌పెక్టర్ గంగరాజూ నీ ఇన్వెస్టిగేషన్ ఎంతవరకూ వచ్చింది? ఆ పత్రిక దొంగ దొరికాడా? హ..హ్హ... హ్హ.. నువ్వేం పట్టుకుంటావు గానీ ఇది విను, సోదరులారా! నేను క్రితం జన్మలో పత్రికాభిమానిని. అది ఉంటే నాకు నిద్రాహారాలు కూడా ఉండేవి .కాదు. రచయితవుదామన్న ఉద్దేశ్యంతో ఎన్నో కథలు రాశాను. కానీ వీళ్ళు, ఈ పత్రికా సంపాదకులు నా కథలన్నిటినీ చిడపురుగుల్లా చూస్తూ చెత్తబుట్టకి దాఖలు చేశారు. అయినా నాకు పత్రిక మీద అభిమానం పోలేదు. దురదృష్టవశాత్తు ఒక ప్రమాదంలో అర్ధాయిష్షుతో పోయేను. ఇప్పుడు కూడా నాకు పత్రిక ఉంటేనే రోజు గడుస్తుంది. ఆ పత్రిక దొంగను నేనే. చావ ఉంటే నన్ను పట్టుకోండి. అయినా నేనేం మిమ్మల్ని బాధపెట్టడం లేదే! వారానికి ఒకరింట్లో పత్రిక తీసుకుపోతున్నా, కాబట్టి దొంగని వెతకాలన్న ప్రయత్నం మానుకొని నాకు సహకరించండి. బ్రతికి సాధించలేనిది చచ్చాక అయినా చాలా గ్రాండ్‌గా సాధించగలిగాను మా ప్రపంచంలో కూడా పత్రిక సరు క్యులేషన్ పెరుగుతున్నందుకు మీ కందరికీ ఇది గర్వకారణం. అరరె! చాలా ఆలస్యం అయిపోయింది. ఉగాది నవలల పోటీకి ప్లాట్ ఆలోచించి ఈ డబ్బుతో కాగితాలు కొనుక్కోవాలి! మళ్లీ అప్పుడు కలుద్దాం బై" ఖాళీ పళ్లెం టేబిల్ మీదకి చేరింది గాలిలో తేలుతూ. సభ ఊపిరి తీసుకుంది.